# వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శుక్రవారం
13.02.2026

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## సింగరేణి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ అధికారి



సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికా రి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అధికారిక బాధ్యతలు స్వీకరించారు. 2002 బ్యాచ్ తెలంగాణ కేడర్‌కు చెం దిన బుద్ధ ప్రకాష్ గతంలో షె డ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేశా రు. రవాణా, భూమి రికార్డులు , సామాజిక సంక్షే మంలో విస్తృత అనుభ వం ఆయనకు ఉంది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల కమిషనర్ , ఇన్‌స్పెక్టర్ జనరల్, సర్వే సెటిల్మెంట్లు అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ , భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

## చితక్కొట్టిన పాండ్యా, ఇషాన్

నమీబియాను చిత్తుచేసిన టీంఇండియా

వరుణ్ చక్రవర్తిమ్యాజిక్..పాక్‌తో మ్యాచ్‌కు రెడీ



4లో..

పొట్టి ప్రపంచకప్‌లో యూఎస్‌ఏపై స్వల్ప తేడాతో నెగ్గిన భారత్.. రెండో మ్యాచ్‌లో పంజా విసిరింది. పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు రెఢీ అంటూ టాప్ గేర్ ఆటతో నమీబియాను చిత్తు చేసింది. ఓపెనర్ ఇషాన్ కిషన్(61) ఊచకోతకు, హార్దిక్ పాండ్యా(52)ల మెరు పులు తోడవ్వగా.. ప్రత్యర్థికి 210 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన టీమిండియా 93 పరుగుల తేడాతో గెలుపొందింది. భారీ ఛేదనలో ఓపెనర్లు దూకుడుగా ఆడినా.. వరుణ్ చక్రవర్తి(3-7) ఒకే ఓవర్లో రెండు వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బకొట్టాడు. చివరి బ్యాటర్ గ్రీన్ షాట్ ఆడబోగా వికెట్లకు తాకడంతో టీమిండియా పొట్టి కప్‌లో వరుసగా పదో విజయం నమోదు చేసింది.

## బ్లాక్మెయిల్ జర్నలిజం క్యాన్సర్‌కన్నా ప్రమాదం

5లో..

# పురతీర్పు నేడే

- ముని్సిపోల్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు
- తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు
- పది గంటల్లోపే తొలి ఫలితం



4లో..

### ఇదీ మున్సి'పోల్' లెక్క

| | |
|---|---|
| మున్సిపాలిటీల సంఖ్య | 116 |
| వార్డుల సంఖ్య | 2,582 |
| ఏకగ్రీవమైన వార్డులు | 12 |
| వాయిదాపడిన వార్డులు | 1 |
| మిగిలిన వార్డులు | 2,569 |
| బరిలో ఉన్న అభ్యర్థులు | 10,719 |
| కార్పొరేషన్ల సంఖ్య | 7 |
| డివిజన్ల సంఖ్య | 414 |
| ఏకగ్రీవమైన డివిజన్లు | 2 |
| మిగిలిన డివిజన్లు | 412 |
| బరిలో ఉన్న అభ్యర్థులు | 2,225 |

**రాష్ట్రంలో** పురపోరు తుది దశకు చేరింది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన అభ్య ర్థుల భవితవ్యం మరికొన్ని గంటల్లో తేలిపోనున్నది. 116 మున్సిపాలి టీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో జరి గిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రి య శుక్రవారం ఉదయం 8 గంట లకు ప్రారంభం కానున్నది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. మున్సిపాలిటీల తొలి ఫలితం 10 గంటల్లోపే వచ్చే అవకాశం ఉన్నది. కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు కాస్త ఆలస్యమ వుతాయని ఎస్ఈసీ వర్గాలు వెల్ల డించాయి. రాష్ట్రవ్యా ప్తంగా మొత్తం 136 ఓట్ల లెకింపు కేంద్రాలను సిద్ధం చేశారు.


ఎట్టి శ్రమలలో ఉన్నవారినైనను ఆదరించుటకు శక్తిగలవార మగునట్లు, ఆయన మాశ్రమ అంతటిలో మమ్మును ఆదరించు చున్నాడు.

2 కొరింథీ 1:4

# ఆదరణ కూడిక



మా హృదయ ఫలకాలపై చెక్కిన సజీవ శిల్పం మీ రూపం..
అనురాగానికి చిరునామా..మీ హృదయం
మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం ..నడిచిన ప్రతిదారి సదాశయం..
చేరిన ప్రతి గమ్యం స్ఫూర్తి శిఖరం..మీరే మాకు మార్గదర్శి..
ప్రేమానురాగాలతో మా అందరికీ వెలుగునిచ్చి ..
జీవనజ్యోతిగా ఆఖరి వరకుదారి చూపావు..అలసి సొలసిపోయి..
విశ్రమించిన.. మీ పాదాలకు మా హృదయ నివాళులు అర్పిస్తూ...

మీ జ్ఞాపకాలతో ముందుకు సాగుతూ..

కీ॥శే॥ కన్నూరి చంద్రయ్య ( ఇస్సాకు ) గారు

మరణం : 03-02-2026

13-02-2026 శుక్రవారం ఉదయం 10:30 ని : లకు ప్రార్ధన కూడిక

స్థలం:- గ్రామం: ఆదివారంపేట,మండలం : రామగిరి, జిల్లా: పెద్దపల్లి...

కుటుంబ సభ్యులు - బంధుమిత్రులు

# కన్నెర్ర చేసిన కార్మిక లోకం

**కార్మిక సంఘాల ధర్నాలో పాల్గొన్న టిపిసిసి సామెల్ కార్తీక్**

**వాస్తవం: శేర్లింగంపల్లి**

భారత దేశం నరేంద్ర మోడీ పాలనలో ఆర్థికంగా పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోనుంది. పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టిన పలు కీలక బిల్లులను చూస్తే ఇట్టే అర్థమైపోతుంది. అగ్రరాజ్యం అమెరికా తో ట్రేడ్ ఒప్పందాలు చేసుకున్న విధానం పలు అనుమానాలకు తావిస్తుంది. గతం కర్షకుల ఆగ్రహానికి గురైన బీజేపీ ఇప్పుడు కార్మిక లోకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ ఆరోపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్, వామపక్షాలు కలిసి నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పుష్కర కాల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని, ఒకప్పుడు ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో మాజీ ప్రధాని తెలంగాణ ఠీవి పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బలమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసి ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడిందని అన్నారు.




అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో దేశం పారిశ్రామిక రంగం అభివృద్ధికి బాటలు వేసి, ఎనిమిది గంట పని కి చట్టబద్ధత కల్పించి కార్మికుల హక్కులను కాపాడింది. నేటి అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందం వల్ల దేశంలోని టెక్స్‌టైల్ రంగం, వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యం కావడం తథ్యమని జోస్యం చెప్పారు. అబ్కి బార్ చార్ సావ్ అన్న వాళ్ళని 200 సవ్‌కి పరిమితం చేశామని గుర్తు చేశారు.నేడు తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందిస్తున్న ప్రజా పాలన రానున్న రోజుల్లో దేశంలో ప్రజలందరికీ అందించడానికి రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని అన్నారు. అందుకోసం కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని. బీజేపీ ప్రభుత్వం అనుకరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మికులకు అండగా నిలిచి వారి అభ్యున్నతి దిశగా అడుగులు వేస్తున్నామని సామల్ కార్తీక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ,సిపిఐ, సిపిఎం,ఐ ఎన్ టి యూ సి, లేబర్ సెల్, మరియు కర్షక సంఘాలు పాల్గొని ధర్నా అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

# కేటిపిపి ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**వాస్తవం : భూపాలపల్లి**

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు ,విద్యుత్ సవరణ చట్టం- 2025కు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు,ఎన్‌సీసీఓఈఈ పిలుపు మేరకు తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (కేటీపీపీ) ఉద్యోగులు బ్లాక్ బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఉదయం విధులకు హాజరయ్యే ముందు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలియజేశారు. అనంతరం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆర్జిజేన్ నుంచి




డివిజనల్ ఇంజనీర్ స్థాయి అధికారుల వరకు అందరూ కేటీపీపీ ప్రధాన గేటు వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ సవరణ చట్టం-2025 మరియు లేబర్ కోడ్ బిల్లులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కేటీపీపీ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీకి చెందిన 1104 యూనియన్, 327 యూనియన్, 1335 యూనియన్, టీజీపీఈఏ (పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్), టీఎస్ఈఏఈఏ (అసిస్టెంట్ ఇంజనీర్ అసోసియేషన్), కెమిస్ట్ అసోసియేషన్, అకౌంట్స్ అసోసియేషన్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్, బీసీ అసోసియేషన్, వోఎల్ అసోసియేషన్, ఏఐటీయూసీ, సీఐటీయూ, డిప్లొమా అసోసియేషన్, టిఆర్వికేఎస్ యూనియన్ల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు

**3 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహణ: జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**

**వాస్తవం : భూపాలపల్లి**

భూపాలపల్లి మున్సిపాలిటీకి నిర్వహించబడిన ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. ఓట్ల లెక్కింపును పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలోని మిని ఫంక్షన్ హాలులో మొత్తం 10 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి టేబుల్‌కు ఒకరేసి 10 మంది రిటర్నింగ్ అధికారులు నియమించినట్లు తెలిపారు. అదనంగా కౌంటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు 12 మంది టేబుల్ సూపర్‌వైజర్లు,



20 మంది అసిస్టెంట్లు, అలాగే ఇతర సహాయక సిబ్బంది 40 మందిని నియమించినట్లు తెలిపారు.ఓట్ల లెక్కింపును మొత్తం 3 రౌండ్లలో పటిష్ట పర్యవేక్షణ, వీడియో గ్రఫి మధ్య నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రౌండ్ అనంతరం ఫలితాలను స్పష్టంగా ప్రకటించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారం, పారదర్శకంగా జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ స్పష్టం చేశారు.

## నూతన అంగన్వాడి భవనానికి శంకుస్థాపన



**వాస్తవం :ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్‌దాస్‌పేట ప్రైమరీ స్కూల్ ప్రాంగణంలో నూతన అంగన్వాడి పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సావేరా బేగం, గ్రామ సర్పంచ్ ఎనగందుల నర్సింలు, రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారం కృష్ణారెడ్డి, ఏఎంసీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గుండారపు రాములు, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ నూతన అంగన్వాడి భవనం ద్వారా గ్రామంలోని చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## నాలుగు లేబర్ చట్టాలను తక్షణమే రద్దు చేయాలి



**వాస్తవం : దౌల్తాబాద్:**

బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ చట్టాలను తక్షణమే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆది రంగన్న అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలతో కార్మికులను కేంద్ర ప్రభుత్వం శ్రమదోపిడి చేస్తుందని అన్నారు. ఈ చట్టాల ద్వారా భారతదేశ వ్యాప్తంగా కార్మిక వర్గానికి తీరని నష్టం జరుగుతుందని గతంలో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యధావిధిగా ఉండాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, రమాదేవి, సుజాత, సులోచన, కృష్ణవేణి, బాలమణి, బాలరాజు, రాములు, ముత్యాలు, కృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల విహారయాత్ర



**వాస్తవం : వేములవాడ**

భువనగిరి జిల్లా బీబీనగర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షతన ఆధ్వర్యంలో గురువారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి, కొండగట్టు ఆంజనేయ స్వామి, ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వారిని సుమారు 30 మంది విహార యాత్రలో భాగంగా స్వామివారిని దర్శించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్ ఆంజనేయులు, కార్యదర్శి టి సత్తిరెడ్డి, విశ్రాంత ఉద్యోగులు విహారయాత్రలో పాల్గొని విజయవంతం చేశారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

-రేపాకుల శ్రీనివాస్,
జిల్లా ప్రధాన కార్యదర్శి

చర్ల : వాస్తవం



కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాక శ్రీనివాసరావు విమర్శించారు, దేశ సంపదను, కార్మికుల శ్రమను దోచుకోవడం కోసమే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి కొత్త చట్టాలను తీసుకొచ్చిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా చర్ల మండల కేంద్రంలో సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు వందలాది మందితో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు, తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు,అనంతరం పాయం రాదాకుమారి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం భారత దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కార్పోరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తోందన్నారు,దేశ ప్రయోజనాల కాపాడలేని మోదీ ప్రభుత్వం పై కార్మికులు , రైతులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు , కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ ఏకపక్షంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, అదే విధంగా మన దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసే నూతన విత్తన ముసాయిదా బిల్లు మరియు విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశ భద్రతకు అత్యంత ప్రమాదకరమైన"సస్టైనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా (శాంతి) యాక్ట్" ను ఉపసంహరించుకోవాలని ఇది ప్రైవేట్ మరియు విదేశీ సంస్థలు లాభాపేక్షతో అత్యంత ప్రమాదకర అణు విద్యుత్ ఉత్పత్తిలోకి ప్రవేశించడానికి వీలు కల్పిస్తుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించే యం జి యన్ ఆర్ ఈ జి ఏ ని పునరుద్ధరించాలని వికసిత్ భారత్ రోజ్‌గార్ మరియు అజీవిక మిషన్ (గ్రామిన్) చట్టం, 2025 రద్దు చేయాలని ,బీమా కంపెనీలలో 100% యఫ్ డి ఐ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న 65 లక్షల, ప్రభుత్వ రంగ పోస్టులను భర్తీ చేయాలని ,అంగన్‌వాడీ, ఆశా, మద్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్ఎం వైద్యులు మరియు నర్సులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు,సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు విజయశీల,మండల కన్వీనర్ పాయం రాదాకుమారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బందెల చంటి, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కారం నరేష్, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు కళ్యాణ్,విజయ్,అంగన్వాడీ ప్రాజెక్టు కార్యదర్శి స్వరూప, ఆశావర్కర్స్ యూనియన్ మండల నాయకులు ఎం.సుజాత,రాంబాయి,మద్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల సమ్మక్క,నిరోషా,వివోఏల సంఘం మండల నాయకులు అనురాధ,రవి, గణేష్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాలాజీ, కార్యదర్శి కోడి రెక్కల నాగరాజు, సత్తిరాజు, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ముప్పు కర్షకులకు ఉచ్చు



**పేదల పథకానికి సవా లక్ష ఆంక్షలు : పుస్తకాల నర్సింగ్ రావు.**

వాస్తవం: రాజేంద్రనగర్

దేశవ్యాప్తంగా కార్మికులకు ముప్పు తలపెడుతూ కర్షకుల మెడకు ఉచ్చు బిగిస్తున్నట్లుగా మోడీ ప్రభుత్వ విధానాలు దాపురించాయని సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు విమర్శించారు. గురువారం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ లో జరిగిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుస్తకాల నర్సింగ్ రావు హాజరై మాట్లాడుతూ... నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. 39 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి బలవంతంగా అమలుపరచడం దారుణమన్నారు. కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కును కూడా హరించిందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వీబీ-జీ రాంజీ నామకరణం చేసిందని అన్నారు. ఇంతకుముందు ఈ పథకానికి 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే భరించి రాష్ట్ర ప్రభుత్వం 10% భరించేదని తెలిపారు. ఇప్పుడు కొత్త నిబంధనలతో 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం ప్రభుత్వం భరించాలని నిబంధనలు తేవడం ఏంటని ప్రశ్నించారు. అట్టడుగు వర్గాల నిరుపేదలు పనిచేసుకునే పథకానికి సవాలక్ష ఆంక్షలు పెట్టడమేంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం కన్య గారి నరసింహారెడ్డి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో విదేశీ విత్తన ఒప్పందం చేసుకోవడం వెనుక అంతరం ఏమిటోనని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందాలతో దేశీయ విత్తన కమిటీలు ఎటు పోవాలని, మన రైతులు ఎటు పోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జే. ఆనంద్ గౌడ్, కన్యగారి లక్ష్మి, విజయ ఆనంద్ గౌడ్, జి. సత్యం, సదానంద గౌడ్, సయ్యద్ కాజా, పాండు, సలీం, నాయకులు పాల్గొన్నారు.

## సమ్మెలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



వాస్తవం : జూబ్లీహిల్స్

కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న భారత్ బంద్ కు మద్దతుగా సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్ ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లిలో గురువారం జరిగిన సమ్మెలో పాల్గొన్నారు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్. ఈ సందర్భంగా వి.నవీన్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికసంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని ప్రయత్నిస్తోందన్నారు.మోదీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలుతో కార్పొరేట్ సంస్థల సులభతర వ్యాపారానికి ద్వారాలు తెరిచిందని పేర్కొన్నారు.వెంటనే లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జ్యోతి పాల్గొన్నారు.

## మహా శివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



వాస్తవం : వేములవాడ

మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలో చేస్తున్న ఏర్పాట్లను రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం పరిశీలించారు. పార్కింగ్ ఏరియా, క్యూలైన్లు, పారిశుధ్య పనులు, ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు సులభంగా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈపరిశీలనలో డీఆర్ డిఓ గీత, ఆర్ అండ్ బి ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, ఆలయ ఈఈ రాజేష్ పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా భద్రతా ఏర్పాట్లు

జిల్లా ఎస్పీ మహేష్ బిగితే



వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి): మహాశివరాత్రి జాతర సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.శ్రీ భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా స్వామి వారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చే భక్తులకు స్వామి వారి దర్శనం సులభంగా, ప్రశాంతంగా జరిగేలా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ..ఈనెల 14, 15, 16 తేదీల్లో జరుగు మహా శివరాత్రి జాతరను విజయవంతం చేయడానికి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని సూచించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భీమేశ్వర ఆలయంతో పాటు, బదిపోచమ్మ ఆలయం,నాంపెల్లి ఆలయం,అగ్రహారం ఆలయల వద్ద భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని తెలిపారు.ఈసమావేశంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్ లు వీరప్రసాద్,కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మధుకర్, రవి, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.

# పసికూనపై ఇషాన్, పాండ్యా పంజా..

**నమీబియాను చిత్తుచేసిన టీంఇండియా**

పొట్టి ప్రపంచకప్‌లో యూఎస్ ఏపై స్వల్ప తేడాతో నెగ్గిన భారత్.. రెండో మ్యాచ్‌లో పంజా విసిరింది. పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు రెడీ అంటూ టాప్ గేర్ ఆటతో నమీబియాను చిత్తు చేసింది. ఓపెనర్ ఇషాన్ కిషన్(61) ఊచకోతకు, హర్దిక్ పాండ్యా(52)ల మెరుపులు తోడవ్వగా.. ప్రత్యర్థికి 210 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన టీమిండియా 93 పరుగుల తేడాతో గెలుపొందింది. భారీ ఛేదనలో ఓపెనర్లు దూకుడుగా ఆడినా.. వరుణ్ చక్రవర్తి(3-7) ఒకే ఓవర్లో రెండు వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బకొట్టాడు. చివరి బ్యాటర్ గ్రీన్ షాట్ ఆడబోగా వికెట్లకు తాకడంతో టీమిండియా పొట్టి కప్‌లో వరుసగా పదో విజయం నమోదు చేసింది.ఆతిథ్య భారత జట్టు ప్రపంచకప్‌లో అదిరే ప్రదర్శన చేసింది. యూఎస్ఏపై తేలిపోయిన టాపార్డర్.. ముఖ్యంగా ఓపెనర్ ఇషాన్ కిషన్(61) నమీబియాపై పిడుగల్లే విరుచుకుపడగా.. హార్దిక్ పాండ్యా(52) విధ్వంసంతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. అనంతరం బంతితో వరుణ్ చక్రవర్తి(3-7) మ్యాజిక్ చేయగా ప్రత్యర్థి బ్యాటర్లు క్రీజులో నిలవలేక పోయారు. బ్యాటుతో మెరిసి, రెండు వికెట్లు తీసిన పాండ్యా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. 93 పరుగుల విజయంతో ఆదివారం పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు మేము రెడీ అని హెచ్చరికలు పంపింది టీమిండియా.

**వరుణ్ మ్యాజిక్..**

టీమిండియా నిర్దేశించిన భారీ ఛేదనను నమీబియా ఓపెనర్లు దూకుడగా ఆరంభించారు. లోరెన్ స్టీన్ కాంప్(29), జన్ ఫ్రైలింక్(22)లు భారత పేసర్లను ఒత్తిడిలో పడేస్తూ బౌండరీలతో చెలరేగారు. ఈ జోడీని అర్ష్‌దీప్ సింగ్(1-36) విడదీసి




తొలి బ్రేకిచ్చాడు. కానీ, వరుణ్ చక్రవర్తి మలుపు తిప్పాడు. 10వ ఓవర్లో రెండు వికెట్లు తీసి నమీబియాను కష్టాల్లోకి నెట్టాడు. ఆ తర్వాతి ఓవర్లో కెప్టెన్ ఎరాస్మస్ (18) ఔటయ్యాడు. అక్షర్ పటేల్ ఓవర్లో రెండు సిక్సర్లు బాదిన అతడు..ఈసారి మరోషాట్‌కు యత్నించి తిలక్ వర్మ చేతికి చిక్కాడు.. అంతే.. 88కే ఐదు వికెట్లు పడ్డాయి. బుమ్రా డైవింగ్ క్యాచ్‌తో మలన్ కుర్గర్(5)ను పెవిలియన్ పంపగా అప్పటికే నమీబియా ఓటమి ఖాయమైంది. కాసేపు ప్రతిఘటించిన రూబెన్ ట్రంపుల్‌మన్ (6)ను బుమ్రా బౌల్డ్ చేయగా.. హార్దిక్ తన చివరి ఓవర్లో వరుసగా ఇద్దరిని ఔట్ చేసి హ్యాట్రిక్‌పై నిలిచాడు. చివరి బ్యాటర్ గ్రీన్ షాట్ ఆడబోగా వికెట్లకు తాకడంతో టీమిండియా పొట్టి కప్‌లో వరుసగా పదో విజయం నమోదు చేసింది. ఈ ఎడిషన్‌లో రెండో విజయంతో సూర్యకుమార్ సేన గ్రూప్ ఏ పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది.

**చితక్కొట్టిన పాండ్యా, ఇషాన్**

పొట్టి ప్రపంచకప్ ఆరంభ పోరులో తేలిపోయిన భారత బ్యాటర్లు నమీబియాపై ఉతికేశారు. ఓపెనర్ ఇషాన్ కిషన్(61) తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగి ప్రత్యర్థి బౌలర్ల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీశాడు.. మెరుప అర్ధశతకంతో భారీస్కోర్‌కు పునాది వేసిన ఇషాన్ ఔటకాగానే.. మిడిలార్డర్ అతడిని అనుసరించారు. అయితే.. ఆఖర్లో హార్దిక్ పాండ్యా(52), శివం దూబే(23)లు తమ స్టయిల్ మెరుపులతో ఫినిషింగ్ టచ్ ఇచ్చారు. ఆఖరి రెండు ఓవర్లలో నాలుగు వికెట్లు పడడంతో 208కే టీమిండియా పరిమితమైంది. లేదంటే.. 220 పైగా స్కోర్ చేసేది.




# పురతీర్పు నేడే..

## మున్సి పోల్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు
## తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
## 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు
## పది గంటల్లోపే తొలి ఫలితం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 :** రాష్ట్రంలో పురపోరు తుది దశకు చేరింది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన అభ్యర్థుల భవితవ్యం మరికొన్ని గంటల్లో తేలిపోనున్నది. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్నది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. మున్సిపాలిటీల తొలి ఫలితం 10 గంటల్లోపే వచ్చే అవకాశం ఉన్నది. కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు కాస్త ఆలస్యమవుతాయని ఎస్ఈసీ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 136 ఓట్ల లెకింపు కేంద్రాలను సిద్ధం చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భారీ భద్రతను ఏర్పాటుచేశారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం బీఎన్ఎస్ సెక్షన్ 163 అమల్లో ఉంటుందని ఎన్నికల సంఘం కార్యదర్శి లింగ్యా నాయక్ తెలిపారు.

**ఓట్ల లెకింపు, ఫలితాల వెల్లడి ఇలా..**

ఓట్ల లెకింపు పారదర్శకంగా జరుగడానికి ప్రత్యేక విధానాన్ని అనుసరిస్తున్నట్టు ఎస్ఈసీ కార్యదర్శి లింగ్యా నాయక్ తెలిపారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. మొదట పోస్టల్ బ్యాలెట్ల లెకింపును చేపడుతారు. ఆ తర్వాత సాధారణ బ్యాలెట్ పేపర్లను లెక్కిస్తారు. ఒకో వార్డు బ్యాలెట్ బాక్సులను వరుసగా లెకింపు టేబుళ్ల వద్దకు చేరుస్తారు. ప్రతి పోలింగ్‌స్టేషన్ బ్యాలెట్లనూ 25 చొప్పున కట్టలుగా కడతారు. వార్డులోని అన్ని పోలింగ్‌స్టేషన్ల బ్యాలెట్ కట్టలను ఒక డ్రమ్‌లో వేసి క్షుణ్ణంగా కలుపుతారు. ఆ తర్వాతే వివరణాత్మక లెక్కింపు మొదలవుతుంది. ప్రతి రౌండ్‌లో డ్రమ్ నుంచి 1,000 బ్యాలెట్ పేపర్లను (40 కట్టలు) తీసి లెకింపు టేబుళ్లకు పంపిస్తారు. చెక్ ట్రేలలో అభ్యర్థుల వారీగా, నోటా, సందేహాస్పద ఓట్లను వేరు చేస్తారు. ప్రతి బ్యాలెట్‌ను అభ్యర్థుల ఏజెంట్లకు చూపిన తర్వాతే లెక్కిస్తారు. 100 ఓట్లు పూర్తికాగానే ఒక కట్టగా కడతారు. ప్రతి రౌండ్ ముగిసిన వెంటనే అభ్యర్థుల వారీగా వచ్చిన ఓట్లు, తిరసరించిన ఓట్ల వివరాలను రిజల్ట్ షీట్‌లో నమోదు చేసి, ఏజెంట్ల సంతకాలు తీసుకొంటారు. వార్డులోని అన్ని ఓట్ల లెకింపు పూర్తయి, రిటర్నింగ్ అధికారి ధ్రువీకరించిన తర్వాత అధికారికంగా ఫలితాలను ప్రకటించి, విజేతలకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తారు.

**కేంద్రాల్లోకి వీరికే అనుమతి**

ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి కేవలం లెక్కింపు పర్యవేక్షకులు, సహాయకులు, అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుంది. చెల్లుబాటయ్యే పాస్‌లు ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతిస్తారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కౌంటింగ్ హాల్‌లోకి తీసుకురావ డంపై నిషేధం విధించారు. పారద ర్శకత కోసం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద, కౌంటింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు.

**ఇదీ మున్సి 'పోల్' లెక్క**

| | |
|---|---|
| మున్సిపాలిటీల సంఖ్య | 116 |
| వార్డుల సంఖ్య | 2,582 |
| ఏకగ్రీవమైన వార్డులు | 12 |
| వాయిదాపడిన వార్డులు | 1 |
| మిగిలిన వార్డులు | 2,569 |
| బరిలో ఉన్న అభ్యర్థులు | 10,719 |
| కార్పొరేషన్ల సంఖ్య | 7 |
| డివిజన్ల సంఖ్య | 414 |
| ఏకగ్రీవమైన డివిజన్లు | 2 |
| మిగిలిన డివిజన్లు | 412 |
| బరిలో ఉన్న అభ్యర్థులు | 2,225 |

వాస్తవం



# బ్లాక్మెయిల్ జర్నలిజం క్యాన్సర్‌కన్నా ప్రమాదం

## కలానికి పట్టిన చీడ వదిలేదెలా?



.......................

కే.ఆర్ 'శైలి' పాత్రికేయ పాఠశాల
పాఠం 13.02.2026

.......................

**ప్రజాస్వామ్యానికి** మీడియాని కావలిగా చెబుతారు. కార్యనిర్వాహక, శాసన, న్యాయశాఖల తర్వాత పాత్రికేయమే నాలుగో స్తంభంగా,ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్నది. ఇంత ప్రాముఖ్యం కల్గిన పాత్రికేయానికి ప్రశ్నించే స్వేచ్ఛ ఏమేర ఉన్నదో అంతే స్థాయిలో కట్టుబాట్లు కూడా ఉన్నాయి. స్వీయ నియంత్రణ ఉండాల్సిన అవసరం కూడా ఉన్నది. పత్రికలు, మీడియాలకి ప్రజాసమస్యలే ప్రధాన అజెండాగా ఉండాలి. ఆ దిశగా అక్షరాలకు పదును పెట్టాలి. అవినీతి,అక్రమాలు, లంచగొండితనంపై అక్షరాయుధాలను సంధించాలి. అయితే ఈ క్రమంలో పాత్రికేయ విలువలను, కట్టుబాట్లను, హద్దులను దాటరాదు. ఏ వార్త రాసినా..కథనాన్ని ప్రచురితం చేసినా ప్రజాహితమే ఉండాలి. వ్యవస్థలలోని మంచీచెడులను వెలుగులోకి తీసుకరావాలి.అయితే ఇటీవల పాత్రికేయంలో బ్లాక్‌మెయిలింగ్ అనే పదం పదేపదే విన్పిస్తోంది. అసలు ఈ బ్లాక్‌మెయిల్ విధానం ఏంటో ఒకసారి పరిశీలిద్దాం. ఒక వ్యక్తి లేదా ప్రభుత్వ ఉద్యోగి లేదా ఒక కంపెనీ లేదా వ్యవస్థల్లో ఎక్కడో ఓ చోట తప్పు జరిగింది. ఆ తప్పు మూలంగా చాలామందికి నష్టం కలుతుందనుకుంటే..అలాంటి తప్పును తెలుసుకున్న పాత్రికేయులు ఆ విషయాన్ని సమాజహితం కోరి వెలుగులోకి తీసుకరావాలి.అయితే జరిగిన తప్పును వెలుగులోకి తీసుక రాకుండా తనకు తెలిసిన విషయాన్ని తప్పు చేసిన వ్యక్తి లేదా వ్యవస్థ ముందు నిలిపి బేరసారాలు అడటమే బ్లాకమెయిలింగ్‌గా చెప్ప వచ్చు. చేసిన తప్పును బయట ప్రపంచానికి తెలియజేయకుండా దాచిపెట్టడానికి ఆర్థికంగా లేదా ఇంకో రకంగా లాభపడటమే ఈ విధానంలో ముఖ్య విషయం. బేరం కుదిరితే తనకు తెలిసిన విషయాన్ని కప్పిపుచ్చుతారు. సమాజహితానికి ఉపయోగపడే నిజమైనా దాన్ని దాచి లాభం పొందుతారు. అయితే ఇలాంటి బ్లాక్‌మెయిలింగ్ విధానం ఇటీవల మీడియాలో బాగా పెరిగిపోయిందనే అపవాదు ఉన్నది. చాలా మీడియాలు కేవలం ఈ విధానాన్ని నమ్ముకునే మనుగడ సాగిస్తున్నాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇందుకోసం ప్రత్యేకంగా యంత్రాంగాలను ఏర్పాటు చేసుకుని వ్యవస్థలు, వ్యక్తులు, సంస్థలపై నిఘా ఉంచి లోపాలను వెతికిపట్టుకుం టున్నారు. ధనార్జనే ధ్యేయంగా కొన్ని సూడో మీడియాలు తమ కార్యకలాపాలను నడుపుతున్నాయనే ఆరోపణలు నలువైపులా విన్పిస్తున్నాయి. జర్నలిజం కట్టుబాట్లను, నైతికతను వీడి ఈ పద్ధతుల్లో పాత్రికేయాన్ని ఉపయోగిస్తున్న కొందరి మూలంగా యావత్ జర్నలిజమే ప్రమాదంలో పడిపోయింది. బ్లాక్‌మెయిలింగ్ విధానంలో పాత్రికేయాన్ని కొనసాగిస్తే తేలిగ్గా ధనార్జన చేయవచ్చనే దురాశతో కొందరు కొత్త వ్యక్తులు జర్నలిస్టులుగా అవతారమెత్తి నిత్యం ఎక్కడో ఓ చోట పోలీసులకు దొరికిపోయి కటకటాలపాలవుతున్నారు. వ్యక్తుల వ్యక్తిగత జీవితాల్లోకి కూడా తొంగి చూస్తూ దొరికిన తప్పులు లేదా అవకతవకలను చూపెట్టి భయపెడుతూ బేరసారాలకు దిగడం ఒక్కోసారి శృతి మించితోంది. ఆరు సంవత్సరాల క్రితం ఓ జిల్లాలో ఈ బ్లాక్‌మెయిల్ విధానం ఒకటి బయపడింది.ఈ క్రమంలో ఆశ్చర్యపోయే విషయాలు వెలుగుచూశాయి. ఓ మీడియా సంస్థను అడ్డం పెట్టుకుని నలుగురైదుగురు వ్యక్తులు ఓ ముఠాగా ఏర్పడ్డారు. ఇందులో కొందరు యువతులు కూడా ఉన్నారు. సమాజంలో పేరు ఉన్న వ్యక్తులు లేదా బాగా డబ్బున్న వ్యక్తులు లేదా ప్రభుత్వ ఉద్యోగులను టార్గెట్ చేసుకుని వీరు తమ ప్రణాళికను అమలు చేసేవారు. మొదటగా తాము టార్గెట్ చేసిన వ్యక్తితో ఫోన్ ద్వారా యువతులు పరిచయం పెంచుకుంటారు. అనంతరం మాటలు బాగా కలిపి ముగ్గులోకి దింపుతారు. తాత్కాలిక సుఖాలను కోరిన సదరు పెద్ద మనుషులు విచక్షణ కోల్పోయి ఈ ముఠా వలలో చిక్కుతారు. ప్రణాళిక ప్రకారం సదరు యువతులు ఆ పెద్ద మనుషులని రంగంలోకి దింపుతారు. అంతా సవ్యంగా సాగుతున్నదనే క్రమంలో ముందుగా ప్రణాళిక ప్రకారం కాపు కాచి ఉన్న ముఠా సభ్యులు కెమారాలను తీసుకపోయి సదరు పెద్ద మనుషుల రాసలీల వ్యవహారాన్ని రాద్ధాంతం చేస్తారు. బెదిరిస్తారు.. డబ్బులు డిమాండ్ చేస్తారు. డబ్బులు ఇవ్వకపోతే మొత్తం వ్యవహారాన్ని రచ్చరచ్చ చేస్తామనే హెచ్చరికలు జారీ చేస్తారు.దీంతో తమ పరువు ఎక్కడ బజారున పడుతుందోననే భయంతో ఈ ముఠా బ్లాక్ మెయిలింగ్‌కు తలొగ్గి లక్షలాది రూపాయలను సమర్పించు కుంటారు. ఇలా చాలామంది ఈ ముఠా వలలో చిక్కారు. లక్షలాది రూపాయలను సమర్పించుకున్నారు. అయితే ఈ వ్యవహారం శృతిమించడంతో ఓ పెద్దమనిషి పోలీసులను ఆశ్రయించడంతో ఈ ముఠా గుట్టంతా బయట పడింది. అదేవిధంగా మీరు చేసే పని చట్టప్రకారం లేదు..నిబంధ నల ప్రకారం నాణ్యత పాటించడంలేదు. అక్కడ కబ్జా చేశారు..ఇక్కడ అక్రమ కట్టడాలు చేశారు..ఇలా ఎన్నో గుట్టులను వెతుకుతూ తెలిసిన నిజాన్ని వెలుగులోకి తీసుకరాకుండా బేరాలకు దిగడం నూటికి నూరుశాతం అనైతికమే. సమాజహితాన్ని కోరేదే పాత్రికేయం. వ్యవస్థలో లోపాలను ఎండగట్టే స్వేచ్ఛ మీడియాకు ఉన్నది. అలా ఉన్న స్వేచ్ఛని బ్లాక్‌మెయిలింగ్‌తో దుర్వినియోగం చేయడం పాత్రికేయం కానే కాదు. అందుకే అసలుసిసలు పాత్రికేయానికి స్వీయ నియంత్రణ, కట్టుబాట్లు ఉంటాయి. తెలిసిన లోపాన్ని లేదా తానే స్వయంగా వెతికి పట్టుకున్న లోపాన్ని వెలుగులోకి తీసుకరాకుండా దాచిపెట్టడం కోసం సదరు బాధ్యులతో బేరసారాలు కుదరని పక్షంలో బాధ్యులను లొంగ తీసుకోవడానికి కొందరు ఇంకో పద్ధతి వాడుతున్నారు. 'అక్కడ అక్రమాలు..ఇక్కడ రాసలీలు' పూర్తి కథనం త్వరలో..అంటూ వివిధ రకాల శీర్షికలతో బ్లాక్‌మెయిలింగ్ దందాకు దిగే ప్రబుద్ధులు కూడా ఉన్నారు. బేరం కుదిరితే ఆ కథనం ఎన్నటికీ రాదు.. బేరం కుదరకపోతే పైపైన తెలిసీ తెలియనట్లుగా ఒక శాంపిల్ కథనం ప్రచురిస్తారు. మిగతా తర్వాతి సంచికలో అని వదులుతారు..ఇది చూసి భయపడి బేరాన్ని కుదర్చుకుంటే ఇక తర్వాత సంచికలు మారినా ఆ కథనం కన్పించదు. ఇలా ఎన్నో ఎత్తుగడలు, దందాలు, ప్రణాళికలు బ్లాక్‌మెయిలింగ్ జర్నలిజంలో కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఇలాంటి జర్నలిజం క్యాన్సర్‌కన్నా ప్రమాదం. ఈ క్యాన్సర్‌ని అరికట్టకపోతే మొత్తం పాత్రికేయ వ్యవస్థనే సర్వనాశనం చేస్తుంది. అందుకే జర్నలిజంలోకి కొత్తగా అడుగుపెట్టాలనుకునేవారు మొదటగా పాత్రికేయ వృత్తి గొప్పదనాన్ని తెలుసుకోవాలి. నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిజం ఔన్నత్యాన్ని పదేపదే మననం చేసుకుంటూ ఉండాలి.మిన్ను విరిగి మీదపడినా పాత్రికేయ కట్టుబాట్లను మీరకుండా ఉండాలి . నీతిని వీడకుండా..నిజాన్ని కప్పిపుచ్చ కుండా తమ వృత్తి బాధ్యతలను నెరవేర్చాలి. అప్పుడే నాలుగో స్తంభం గట్టిగా నిలబడుతుంది. ఆ దిశగా పాత్రికేయులంతా అడుగులు వేయాల్సిన తరుణమిదే.

.......................

**ఇంకో కథనంతో మరో వ్యాసంలో**

.......................


మానసాని కృష్ణారెడ్డి
9618616110
8074124190


.......................






## బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్

**వాస్తవం, బెల్లంపల్లి, ఫిబ్రవరి 12:**

ప్రభుత్వ అధికారులు ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో మాట్లాడారు. సబ్ డివిజన్ పరిధిలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమ పనులు, అభివృద్ధి కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలన్నారు. కార్యాలయంలోని విభాగాలను పరిశీలించి సొంత భవన నిర్మాణం కోసం స్థలాన్ని గుర్తించాలని అధికారులకు సూచించారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం జరిగే మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కౌంటింగ్ సిబ్బందికి త్రాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలని, ఓట్ల లెక్కింపులో



పొరపాట్లు జరగకుండా చూడాలని కోరారు. అదేవిధంగా రామ్ నగర్ ప్రాంతంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసేలా చూడాలన్నారు. కలెక్టర్ దీపక్ కుమార్ వెంట బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, తహసిల్దార్ లావుడియా కృష్ణతో పాటు పలువురు అధికారులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆధునిక వైద్యం అందించాలి

### కలెక్టర్ కుమార్ దీపక్

**వాస్తవం, బెల్లంపల్లి, ఫిబ్రవరి 12:**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆధునిక వైద్యాన్ని అందించేలా చూడాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వార్డులు, మందుల నిలువలు, ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది తమ విధుల పట్ల బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఆసుపత్రికి అవస రమైన వైద్య పరికరాలు, సామాగ్రిని సమకూ రుస్తామని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యాన్ని సందర్శించి పాఠశాలలో



జరుగుతున్న నిర్మాణ పనులను పరిష్కరించారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని చెప్పా రు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవ సర సరుకులను మాత్రమే వినియోగించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలల్లో విద్యా ర్థుల సంఖ్యను పెంచాలని, ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధించాలని కోరారు. వార్షిక పరీక్షలకు విద్యార్థులను సమర్థం చేయడంతో పాటు సబ్జెక్టులలో వెనుకపడ్డ విద్యార్థులపై దృష్టి పెట్టాలని కోరారు.

# మహిళలకు జీవనోపాదుల నిర్వహణపై అవగాహన సదస్సు

వాస్తవం : మోత్కూర్

మహిళలకు జీవనోపాదుల నిర్వహణపై మండల పరిషత్ కార్యాలయంలో మోత్కూరు,అడ్డగుడూరుగుండాల, ఆత్మకూర్ మండల ఏపిఎంలకు,సీసీలకు,వివో ఏలకు,సీఆర్పీలకు స్టార్ట్ అప్ విలేజ్ ఎంటర్ ప్లెన్యూర్ షిప్ ప్రోగ్రాం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సేర్ప్ ఎస్ పిఎం ఉమాపతి,ఏపీడి జంగారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మహిళలు నిర్వహిస్తున్న వ్యాపారాల విస్తరణ కోసం,కొత్త వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడం కోసం, అవగాహన కల్పించారు. వ్యాపార నిర్వహణ అభివృద్ధి కోసం సంఘములో ,సంఘ బంధం లో తీర్మానాలు చేయించి కావాల్సిన లోన్స్ సౌకర్యాన్ని



కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ,ఎస్బిఐ మేనేజర్ కిరణ్,కెనరా బ్యాంక్ మేనేజర్ అశోక్, ఏపీఎంలు కేపీ రాజు, పకీరయ్య, నరసింహ,వెంకటేశ్వర్లు, కళావతి జిల్లా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు రేణుక, పల్లవి, స్వాప్ అధ్యక్షులు శైలజ,అడ్డగూడూర్ అధ్యక్షులు లక్ష్మి,నాలుగు మండలాల సీసీలు, వివో ఏలు,సీఆర్పీలు పాల్గొన్నారు.

# టి యు సి ఐ ఆధ్వర్యంలో ధర్నా విజయవంతం

వాస్తవం : లక్ష్మణ చందా

కేంద్రం ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2020 25 విత్తన సవరణ బిల్లు ఎల్ఐసిలో 100% విలేజ్ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలు ఉపసంహరించాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధా నాలు వెనక్కి తీసుకోవాలని, కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం రోజున,లక్ష్మణ చందా మండల కేంద్రంలో ధర్నా చౌక్‌లో టి యు సి ఐ ఆధ్వర్యంలో సమ్మె చేశారు. ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా సహా య కార్యదర్శి ఎస్ గంగన్న మాట్లాడుతూ మరణాలకు మరణ శాసనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడుల రద్దుకై పోరాడాలని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టా లను కాపాడుకునేంతవరకు పోరాడుతామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడుల అమలుతో 40 కోట్ల సంఘటిత అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలు




చితికిపోయేలా కార్పొరేట్ల లాభాలు ప్రోగేసుకోవడానికి మార్గం సుగమం చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పోరేట్ అనుకూల విధానాలను ఉపసహరించుకోవాలని కార్మిక వర్గం ప్ర తిఘటనకు పూలుకోవాలని లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు ఐక్యంగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ జిల్లా కార్యదర్శి కవిత. లింగన్న. లింగన్న. కిషన్. శంకర్. రవి. శారదా. తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక వారోత్సవాలు

వాస్తవం : మోత్కూర్

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశానుసారం , యాదాద్రి జిల్లా....మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరస్యత పై అవగాహనా కార్యక్రమనికి ముఖ్య అతిధిగా లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ కేవైసీ అప్డేట్ చేసుకోవాలని ఆర్థికంగ ఎదగాలి అంటే ముందుగ వస్తున్న ఆదాయం నుండి పొదుపు చేసుకోవటం అలవాటు చేసుకోవలిన్నారు. ఆ పొదుపు ఆర్ బి ఐ గుర్తింపు పొందిన సంస్థలలో మాత్రమే చేసుకోవాలని, ప్రవేట్ వ్యక్తులను గని సంస్థలను గని నమ్మి మోసపోవద్దని అన్నారు. వృధా ఖర్చులు చేయకుండా తమ కుటుంబ అవసరాల కోసం మాత్రమే డబ్బులు ఖర్చులు పెట్టుకుని మిగతా డబ్బులు పొదుపు చేసుకోవాలన్నారు. ముఖ్యంగ మహిళలు స్వయం సహాయక సంఘాల నుండి తీసుకునే రుణాలు, ఆదాయ వనరులు పెంచుకునే విధంగా ఉండలని అని



అన్నారు...బ్యాంకు ఖాతా లేకుంటే జరిగే నష్టాలను గురుంచి వివరిస్తూ,బ్యాంకు లో ఖాతా తెరవటం తో కలిగే ప్రయోజనాలు,రుణాలు,సాధారణ భద్రత పథకాలు ఖాతా దారునికి లభిస్తాయని,18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరూ భద్రత పథకాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో, డిపిఎం, వెంకటేశ్వర్లు. అడిషనల్ డిఆర్డిఓ, జంగారెడ్డి..ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కిరణ్ కుమార్ మోత్కూరు అడ్డగూడూరు ఏపీఎంలు,ఫకీరయ్య,కళావతి. కౌన్సిలర్స్ యుగంధర్, మహేష్ పాల్గొన్నారు.

## అందోల్ జోగిపేట ఓటర్ల భవితవ్యం నేడే

వాస్తవం : అందోల్

అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల ఫలితాలు నేడు తేలనున్నాయి. దీనికోసం అవసరమైన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. అందోల్ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,దీని కోసం అధికారులు కళాశాలలో 20 వార్డులకు 20 టేబుల్ ఏర్పాటు చేశారు. ఇందులో ఏడు వార్డులు ఒక రౌండ్ చొప్పున 3 రౌండ్ల ఓట్ల లెక్కింపు జరుగు



తుందని మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. కాలేజీ ఆవరణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జోగిపేట ఎస్సై పాండు తెలిపారు.

# అనారోగ్యంతో ఆటో డ్రైవర్ మృతి

## పరామర్శించిన సిఐటియు,ఆటో యూనియన్ నాయకులు



చర్ల : వాస్తవం

మండల పరిధిలోని గొంపల్లి గ్రామానికి చెందినఆటో డ్రైవర్ మచ్చ నాగేంద్ర కుమార్ అనారోగ్యంతో బుధవారం మరణించినారు ఆ కుటుంబాన్ని సిఐటీయూ, ఆటో యూనియన్ నాయకులు గురువారం సందర్శించి ఘన నివాళులర్పించినారు ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూనాగేంద్ర కుమార్ కొన్ని సంవత్సరాలుగా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడని. అయితే ఆటోలకు సరైన కిరాయిలు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ కుటుంబం గడవలేని పరిస్థితికి చేరిందని. ఆర్థిక సమస్యతో సతమతమవుతూ మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నట్లు తెలిపారు. కాబట్టి ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోశ్రీ గణేష్ ఆటో యూనియన్ చర్ల మండల కమిటీ మరియు సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు మరియు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల విహారయాత్ర



వాస్తవం : వేములవాడ

భువనగిరి జిల్లా బీబీనగర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షతన ఆధ్వర్యంలో గురువారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి, కొండగట్టు ఆంజనేయ స్వామి, ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వారిని సుమారు 30 మంది విహారయాత్రలో భాగంగా స్వామివారిని దర్శించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్ ఆంజనేయులు, కార్యదర్శి టి సత్తిరెడ్డి, విశ్రాంత ఉద్యోగులు విహారయాత్రలో పాల్గొని విజయవంతం చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

వాస్తవం : అందోల్



జోగిపేట పట్టణానికి చెందిన చాకలి రామకృష్ణ గుండెపోటు తో ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆ వాడుకు సంబంధించిన కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల శ్రీనివాస్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన అంత్యక్రియలకు పదివేల రూపా యలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గుండెపోటుతోమృతి చెందిన రామకృష్ణ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# శంభు లింగేశ్వర స్వామి జాతరకు ఆహ్వానం



వాస్తవం : దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల కేంద్రంలో మహాశివరాత్రిలో భాగంగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి జాతర మహోత్సవానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిలకు సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ అనురాధ రమేష్ జాతర పత్రికను అందజేసి ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. త్రాగునీరు, పారిశుధ్య సదుపాయాలు, విద్యుత్, రహదారి సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు మెరుగుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ, వార్డు సభ్యులు నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోతులను పట్టి అడవిలో వదలాలి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కోతుల బెడద తీవ్రంగా ఉండడంతో, సమస్య నివారణకు గ్రామంలోని అన్ని కుల సంఘాల సమక్షంలో నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి ఇంటి నుండి రూ. 250 చొప్పున విరాళంగా సేకరించి కోతులను పట్టించి అడవిలో వదిలే కార్యక్రమం చేపట్టాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెడ్డి కుల సంఘం రూ. 50,000, అంబేద్కర్ కాలనీకి చెందిన ఎస్సీ మాదిగ సంఘం తరపున మరో రూ. 50,000 నగదును గ్రామ సర్పంచ్ ఎలగందుల నరసింహులు కు అందజేశారు. ఇతర కుల సంఘాలు కూడా ముందుకు వచ్చి సహకరించనున్నట్లు ప్రకటించడంతో, సర్పంచ్ చొరవతో త్వరలో కోతులు పట్టే కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. గ్రామస్తులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సుంకర రామ్మోహన్ రావును సన్మానించిన కాలనీ వాసులు



వాస్తవం : రాజేంద్రనగర్

కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షునిగా నియమితులైన సుంకర రామ్మోహన్ రావును బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. గురువారం కాలనీలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ... తమ కాలనీ సభ్యుడు అయిన సుంకర రామ్మోహన్ రావు సిఐటియులో బుద్వేల్ యూనిట్ కార్మికునిగా చేరి అంచెలంచెలుగా ఎదిగారన్నారు. అంతేకాకుండా సిఐటియు రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శిగా కొనసాగారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారని గుర్తు చేశారు. రెండు పర్యాయాలు భవన నిర్మాణ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా కూడా పనిచేశారని పేర్కొన్నారు. అంచెలంచెలుగా ఎదిగి నేడు కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితులు కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ హెల్పింగ్ హాండ్స్ సొసైటీ అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి పి. వినోద్ కుమార్, కోశాధికారి వెంకటేష్, సభ్యులు ఏ. భీమయ్య, ఎల్. శేషగిరిరావు, జి. యాదగిరి, ఠాగూర్ కిషన్ సింగ్, విశాల్ వైద్య, రాజు తదితరులు పాల్గొన్నారు.






# లేబర్ కోడులు రద్దు చేయాలి

**స్తంభించిన ఉత్పత్తులు**

**సమ్మెలోకి వేలాది మంది కార్మికులు**

**సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

కార్మికులకు ఉరితాలుగా మారిన లేబర్ కోడులు వెంటనే రద్దు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటి యూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయడం జరిగింది. అందులో భాగంగా గజ్వేల్ పట్టణంలో పాత మున్సిపల్ కార్యాలయం నుండి కోలాభిరామ్ గార్డెన్ వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గజ్వేల్ నియోజకవర్గం లో రాణే మద్రాస్ లిమిటెడ్, ప్రైవేట్ పరిశ్రమలు అంగన్వాడి ఆసా గ్రామపంచాయతీ మధ్యాహ్న భోజనం, మున్సిపల్ గ్రామపంచాయతీ ఐకెపి వివో ఏ, మున్సిపల్ ఆర్పీలు, పారిశ్రామిక కార్మికులు వేలాదిమంది సమ్మెలో పాల్గొన్నారని అన్నారు. ప్రభుత్వం తెచ్చిన నూతన లేబర్ కోడు లు కార్మికులకు కాకుండా యజమానులకు అనుకూలంగా ఉన్నాయని పరిశ్రమల నుండి కోట్లాది రూపాయలు పొందుతున్న బిజెపి కార్మికులను రోడ్డున పడేస్తుందని అన్నారు. కార్మిక, పరిశ్రమల తనిఖీ శాఖ నవమాత్రంగా మారిందని, పరిశ్రమ కార్మికుల ఆరోగ్యం పరంగా పెట్టిందని అన్నారు. వేతనాలు సౌకర్యాలు యజమానులకు సొంతమని, అధికారుల జోక్యం లేకుండా పోతుందని అన్నారు. సమ్మె నోటీసు రెండు నెలలు కాలం పెంచారని అన్నారు. అంగన్వాడి ఆశా మధ్యాహ్న భోజనం ఐకెపి వివో ఏలు, మున్సిపల్ ఆర్పిలకు, గ్రామ పంచాయతీ మున్సిపల్ కార్మికులకు కనీస వేతన 26 వేల రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కార్మిక గుర్తించి ఈఎస్ఐపిఎఫ్ చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని లేనిచో భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తామని అన్నారు. హైర్ ఫైర్ విధానంతో ఉద్యోగ భద్రతకు ప్రమాదం ఉందని, అగ్రిమెంట్ పేరుతో ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అన్నారు. ఉపాధి పథకం రద్దుచేసి చట్టబద్ధత తొలగించి విబి జి రాంజీ పథకం పేరుతో పేదలకు ఉపాధి లేకుండా చేస్తుంది అన్నారు. నూతన విద్యుత్ చట్టం ప్రజలకు భారంగా ఉందని, విత్తన చట్టం రైతులకు నష్టం చేస్తుందని, రైతులకు భద్రత లేకుండా ఉన్నదని అన్నారు. ఎల్ఐసి ని వంద శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా డబ్బులకు ప్రమాదం పొంచి ఉందని, దేశీ అభివృద్ధికి ఆటంకంగా ఉంటుందని అన్నారు. రైతు కార్మిక వ్యతిరేక చట్టాలు వద్ద వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని కార్మికులు రైతాంగం కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, జిల్లా నాయకులు వేణుగోపాల్, రంగారెడ్డి, సుభద్ర, రాజు, మహాలక్ష్మి విజయ బాబురావు, స్వామి నర్సింలు మహేష్ కనుకయ్య కల్పన కుమార్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వానికి కార్మిక వ్యతిరేక విధానాలు

**నూతన లేబర్ కోడ్స్‌తో కార్మికులకు తీవ్ర నష్టం**

**చిగురుమామిడిలో కార్మిక సంఘాల సమ్మె**



**వాస్తవం : చిగురుమామిడి**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని సిఐటియు,ఎఐటియుసి,బిఆర్టియు,అన్ని ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘాల దేశ వ్యాప్త సమ్మె పిలుపు మేరకు గురువారం చిగురుమామిడి మండల కేంద్రంలో సిఐటియు ట్రేడ్ యూనియన్ సంఘాల కార్మికులు సమ్మె చేశారు. ఈ సమ్మెలో మండలంలోని అన్ని గ్రామాల కార్మిక సంఘాల కార్మికులు ఆశా కార్యకర్తలు,అంగన్వాడి,మధ్యాహ్నం భోజనం,హమాలీ,గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొని సమ్మెలో నిరసన తెలిపారు. చిగురుమామిడి బస్ స్టాండ్ చౌరస్తా నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు వెళ్ళారు. ర్యాలీలో కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని నినాదాలు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలతో కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నారని వ్యతిరేకించారు. ఈ సమ్మెలో సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షురాలు మారెళ్ళ శ్రీలత పాల్గొని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలన్నారు. కార్మికులు 100 సంవత్సరాలు పోరాడి తీసుకొచ్చిన 29 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందన్నారు, అవి కార్మికులకు,రైతులకు, ప్రజలకు నష్టం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా,సమ్మె చేసే హక్కు లేకుండా, 8 గంటల పని సమయం కాకుండా పని గంటలు పెంచుతూ,వేతనాలు అడిగే హక్కు లేకుండా కార్మికులకు తీవ్రంగా నష్టం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం రద్దు ద్వారా గ్రామీణ పేదలకు ఉపాధి అందకుండా ఉందన్నారు. విబిజీ రాంజీ విద్యుత్ సవరణతో రైతులకు నష్టం కలుగుతుందన్నారు. తక్కువ వేతనాలతో ఎక్కువ పనులు చేయించుకుంటూ శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని కార్మికుల పక్షాన డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో కార్మికులను,రైతులను, ప్రజలను అందరిని ఐక్యం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరిక చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బి విజయ,తిరుమల,పద్మ,ధనలక్ష్మి,ఆయాలు పద్మ,పావని, మండల ఆశా యూనియన్ అధ్యక్షురాలు నాగేంది పద్మ, కార్యదర్శి బోయిని ప్రియాంక,కల్పన,అంజలి, సునిత,సరోజన,శ్వేత,గ్రామ పంచాయతీ కార్మికులు సునీత,శాంత సరవ,రాధ,కార్తిక్,వెంకటస్వామి,అందె అంకవ్వ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సెమీ ఫైనల్‌కు మార్కుక్ ఖూఖ




**మార్కుక్ : వాస్తవం**

మండల కేంద్రమైన మార్కుక్ లో జరుగుతున్న కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా గురువారం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో పాములపర్తి టీంతో మార్కుక్‌కు చెందిన ఖూఖ జట్టు అద్భుత ప్రదర్శనతో గెలుపొంది సెమీ ఫైనల్‌కు అర్హత సాధించింది. ప్రారంభం నుంచే సమన్వయంతో ఆడిన ఖూఖ ఆటగాళ్లు ప్రత్యర్థి జట్టుపై పూర్తి ఆధిపత్యం చాటారు. ముఖ్యంగా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమిష్టి కృషి కనబరిచిన టీం సభ్యులు,కీలక సమయంలో చురుకైన ఆటతీరు ప్రదర్శించిన బొడ్డుల ప్రవీణ్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' పురస్కారం లభించింది. ఈ అవార్డును ఉపసర్పంచ్ సాయిని మహేష్ అందజేశారు. ఈ ఉప సర్పంచ్ మహేష్ మాట్లాడుతూజట్టు విజయం పట్ల హర్షం వ్యక్తం. సెమీ ఫైనల్‌లో కూడా ఇదే ఉత్సాహంతో ఆడి విజయం సాధించాలనిఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు సంతోష్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,ప్రవీణ్ చారి,సతీష్ గౌడ్,బాబు క్రీడాకారులు సంతోష్,ప్రవీణ్,నరేష్,రమేష్,భాస్కర్,ఉన్నారు

# 24వ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆవిర్భావ దినోత్సవం



**వాస్తవం : శేర్లింగంపల్లి**

24వ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు,లా అండ్ ఆర్డర్ పోలీసులతో కలిసి రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్‌లు ధరించిన వాహనదారులు, సరైన యూనిఫాం ధరించిన ఆటో రిక్షా డ్రైవర్లు, సీటు బెల్టులు వాడుతున్న కారు డ్రైవర్లను పోలీసు సిబ్బంది అభినందించి ప్రోత్సహించారు. ట్రాఫిక్ నిబంధనలను అనుసరిస్తున్న మరియు నిర్దేశించిన క్రాసింగ్‌లను ఉపయోగిస్తున్న పాదచారులను కూడా గుర్తించి ప్రోత్సహించారు. వేడుకలను పురస్కరించుకుని, సైబరాబాద్ పోలీసు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోలీసులు బాధ్యతాయుతమైన రహదారి వినియోగదారులకు గులాబీ పువ్వులు మరియు చాక్లెట్‌లతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసారు. రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతోపాటు ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతాయుతంగా పాటించే పౌరులను అభినందించడం మా లక్ష్యం అని తెలిపారు. ఈ సందర్భంగా మియాపూర్ ట్రాఫిక్ ఏసిపి సర్,మియాపూర్ ఎల్అండ్ ఒ ఎస్‌హెచ్ఓ,శివ ప్రసాద్,మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్,పోలీస్ సిబ్బంది కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.

## లైబ్రరీకి రాజ్యాంగ పుస్తకాల అందజేత



**వాస్తవం : వేములవాడ**

బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోనిప్రభుత్వ లైబ్రరీకి రాజ్యాంగ పుస్తకాలను బహుజన రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ప్రధాన కార్యదర్శి లక్కె సాగర్ మాట్లాడుతూ..., దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు,స్వేచ్ఛలు కల్పించే మహత్తర గ్రంథమని, దాని ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకుని కాపాడాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. యువత రాజ్యాంగ స్ఫూర్తిని తెలుసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండా శ్యామ్,నేదురి శ్రీకాంత్,లక్కె దినాకర్,గుడిసె శశి,శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 13నుంచి శివరాత్రి ఉత్సవాలు



**వాస్తవం : ముప్కాల్**

ముప్కాల్ పడిలేచిన మర్రిచెట్టు దేవస్థానం"శ్రీ శివలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు" ఈ నెల 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరుగుతాయని గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కట్ట మహేష్ యాదవ్ గురువారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 ఆదివారం రోజు స్వామి వారి కళ్యాణం, 16న భక్తుల సౌకర్యార్థం అన్నదాన సత్రం ఉంటుందన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలు ప్రజలకు ఉపయోగపడాలి

### కార్పొరేట్లకు కాదు

వాస్తవం : చెన్నూర్ ఆర్సి

మాటల్లోనే బీజేపీ మోడీ ప్రభుత్వానికి దేశ భక్తి.ఆచరణ లో కార్పొరేట్ సంస్థలపై భక్తి.బీజేపీకి పార్లమెంట్లో బలం ఉన్నదని విర్రవీగుతే.....వీదుల్లో ప్రజా పోరాటాల తో త్రిప్పికొట్టడం జరుగుతుంది.లేబర్ కోడ్స్,జాతీయ విత్తన విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలి డిమాండ్.ఉద్యోగ,కార్మిక,రైతు సంఘాల దేశ వ్యాప్త సమ్మెలో బాగంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అధ్వర్యంలో చెన్నూరు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన కార్యక్రమానికి బోడంకి చందు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాజరై మాట్లాడుతూగత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ,కార్మిక,ఉద్యోగ,రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నది.అంగన్వాడీ ఉద్యోగులకు స్థానిక సర్పంచి పర్యవేక్షణ ఎత్తివేయాలని, ప్రీ ప్రైమరీ అంగన్వాడీలోనే ఉంచాలని, అంగన్వాడీలను ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం చట్టం అమలు చేయాలని,దేశ ప్రజలకు నష్టం చేసే విధంగా,కార్పొరేట్ సంస్థల యాజమానుల జేబులు నింపడానికి కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకు వచ్చిన లేబర్ కోడ్స్,గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు, జాతీయ విత్తన బిల్లు,విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయలి. లేకుంటే బీజేపీ మోడీ ప్రభుత్వానికి పుట్టగతులుండావు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్గా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించిందని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన 76 సంవత్సరాలు దాటినా కూడా కార్మికులు కనీస వేతనాలకు,ఉద్యోగ భద్రతను నోచుకోకపోవడం లేదు.వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ పేదలు,వ్యవసాయ కార్మికుల జీవితల్లో వెలుగులు వస్తే బీజేపీ మోడీ నేడు ఉపాధి హామీ పనులను రద్దు చేసి పేదల కడుపులు మద్చే పని చేస్తున్నారు.కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా జాతీయ విత్తన బిల్లును తీసుకువచ్చి విత్తన రంగాన్ని బహుళజాతి కంపెనీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. విద్యుత్ సవరణ చట్టం ద్వారా స్మార్ట్ మీటర్లు అమలు చేసి ముందస్తుగా బిల్లులు వసూలు చేయడం, ఉచిత విద్యుత్ను భవిష్యత్తులో నిలిపివేసే పరిస్థితులు తీసుకురావడం జరుగుతోంది.విద్యుత్ బిల్లులను తెచ్చి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది.



ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ రంగాలను బహుళజాతి కంపెనీలకు అప్పగించడం అన్యాయం.ఉద్యోగ,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సి ఐ టి యు నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో ఉమారాణి మహిళా సంఘం నాయకురాలు, సిఐటియూ నాయకులు కృష్ణమాచారి, పోతుల సరిత, యామిని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు,లక్ష్మి,నాగమణి కల,రాణి, రాజ్యలక్ష్మి,సుగుణ, మధు శ్రీ, భాగ్యలక్ష్మి,రమ్య,స్వరూప, విమల,గౌరమ్మ,పరమేశ్వరి,నాగమణి మధ్యాహ్నం భోజన కార్మికులు శంకరక్కతదితరులు పాల్గొన్నారు.

# కార్మిక,కర్షక,ప్రజావ్యతిరేక చట్టాలను రద్దు చెయ్యాలి



వాస్తవం : మోత్కూర్

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చెయ్యాలని, నిరంకుశ పాలనను నిరశిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం రోజున మోత్కూర్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు, పాసిస్ట్ నిరంకుశ పాలనను నిరషిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, ఈ సమ్మె కేవలం కార్మిక సంఘాల హక్కులకు సభందించినది మాత్రమే కాదని,దేశ ప్రజలందరు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారాల కోసం జరుగుతుందని అన్నారు. రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా కొత్త విత్తనచట్టం,నూతన విద్యుత్ బిల్లు చట్టం సవరణ తేవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వ్యవసాయ కార్మికుల పనిహక్కును కాలరాస్తుందని, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలమైనయని విమర్శించ్చారు. మహిళలపై రోజు రోజుకు హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయని,మనువాద బ్రహ్మనీయ బావజాలంతో దళితులపై దాడులు, ప్రభుత్వ రంగం ఎప్పుడు ప్రైవేటు పరం అవుతుందో నని ప్రభుత్వఉద్యోగులు,సమస్త రంగాలలో కార్మికులు,రైతులు,వ్యవసాయ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే కార్మిక కర్షక, రైతు వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించే చట్టాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నా యకులు రాచకొండ రాములమ్మ, సీఐటీయూ మండల నాయకులు మెంట ఎల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఒ.ె శ్రీను, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ్ళ నరసింహ, కందుకూరి నర్సింహా, గుండు లక్ష్మి, దప్పు లింగమ్మ, పందుల రాములు, నల్ల అండాలు, కూరేళ్ళ అనూష, అరవిండ్, కూరెళ్ళ అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



వాస్తవం : వేములవాడ


వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో నాగుల రాజేశం (50),గీత కార్మికుడు,తాడిచెట్టు పైకి ఎక్కి పనులు చేస్తుండగా అకస్మాత్తుగా కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు వెంటనే ఆయనను సమీప ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు.ప్రస్తుతం ఆయన తీవ్ర గాయాలతో ఇబ్బంది పడుతున్నారని సమాచారం. నాగుల రాజేశం ఎన్నేళ్లుగా గీత కార్మికుడిగా జీవనం సాగిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన నాగుల రాజేశం కు ప్రభుత్వ సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

### ఎన్నికల పోల్ కౌంటింగ్ అధికారులు,

# సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్ర వాల్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కౌంటింగ్ అధికారులు,సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ గురువారం పూర్తి చేశారు.జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీ నివాస్ రెడ్డి తో కలిసి ప్రక్రియను జిల్లా ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పూర్తి చే శారు.ఈ కార్యక్రమంలో డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఈడీఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడకు మహిళా భక్తుల పాదయాత్ర

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామం నుండి గురువారం రోజున మహిళా భక్తులు వేములవాడకు పాద యాత్ర చేపట్టారు. మహాశివరాత్రి సందర్భంగా నారాయణపూర్ గ్రామానికి చెందిన 20 మంది మహిళా భక్తులు, గ్రామంలోని శివాలయం నుండి సుమారు 30 కిలోమీటర్ల దూరం కాలినడకన ప్రయాణించి శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకోవాలని సంక ల్పిం చారు.గ్రామస్తులకు స్వామివారి ఆశీస్సులు కలగాలని ఆకాంక్షతో వేములవాడ శ్రీ రాజరా



జేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని భక్తులు తెలిపారు.ఈ పాదయాత్రను గ్రామ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య, ఉపసర్పంచ్ మోతే మధుసూదన్ రెడ్డి ప్రారంభించి భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# లేబర్ కోడులు రద్దు చేయాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బాల్ లక్ష్మి**

**మార్కుక్ : వాస్తవం**



కార్మికులను మోసం చేసే నూతన లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ సిద్ధిపేట జిల్లా సహాయ కార్యదర్శి చినరాజు బాల్ లక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కర్కపట్ల పారిశ్రామికవాడలో పరిశ్రమలను బంద్ చేయించి, అనంతరం మండల కేంద్రంలో కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన కార్మిక కోడులు కార్మికుల పాలిట యమపాశాలుగా మారాయని విమర్శించారు. కనీస వేతనాలు పెంచకుండా పనిగంటలను 12 గంటలకు పెంచడం కార్మికులపై భారం మోపే చర్య అని అన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా చట్టాలు అమలులోనే సరిగా లేవని, కొత్త కోడులతో కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 1970 కాంట్రాక్ట్ లేబర్ చట్టం రద్దుతో యజమానులు--కాంట్రాక్ట్ కార్మికుల మధ్య బాధ్యతలు స్పష్టంగా లేకపోయాయని, ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిదో అనిశ్చితి నెలకొంటుందని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన సిబ్బంది, ఐకేపీ వీవోలు తదితరులకు గౌరవ వేతనాల పేరుతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు. కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసు, ప్రవీణ్, మల్లేష్, వెంకటేష్, కుమార్, కనుకరాజ్, భాగ్యలక్ష్మి, జానకి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సహాయం



**వాస్తవం : సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని శివానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదివే ఎం నికేష్ 24 డిసెంబర్2025న నీటి సంపులో పడి మృతి చెందడం జరిగింది. నికేష్ తల్లి లావణ్య క్యాన్సర్ తో పోరాటం చేస్తున్నారు. ఒకవైపు కుమారుడు చనిపోయి బాధతో కృంగిపోతూ, మరోవైపు మహమ్మారి క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. లావణ్య ఆర్థిక పరిస్థితి బాగ లేనందున ఉపాధ్యాయ బృందం రూ. 8500 ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులు రూ. 2000 ఆర్థిక సహాయం అందించారు. మానవత దృక్పథంతో ఎవరైనా దాతలు ఉదార స్వభావంతో లావణ్యకి సహాయం చేసి ఆదుకోగలరని కోరుతూ, సహాయం కోసం లావణ్య ఫోన్ నెంబర్ 7673942449 ఫోన్ పే ద్వారా అందించగలరని విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ ఉద్యోగుల సమ్మె

**వాస్తవం : కోనరావుపేట**

దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో కోనరావుపేట మండల కేంద్రంలో గురువారం ఒక్క రోజు సమ్మెను నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కర్నాల అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించే సమ్మె ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె ఈశ్వర్ హాజరయ్యారు. ప్రైవేటీకరణ చర్యలకు తిరిగి కొట్టాలని, కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియుజిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, ఐద్వా జిల్లా కార్యదర్శి విమల, తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, ఆశా వర్కర్ల సంఘం వరలక్ష్మి, జమున, గ్రామ పంచాయతీ సంఘం గోపాల్ శ్రీనివాస్‌హమాలీ సంఘం రాజు, సురేశ్, మధ్యాహ్న భోజన సంఘం కవిత, వసంత, కార్మికులు పాల్గొన్నారు.




# సమన్వయంతో మహా శివరాత్రి జాతరను విజయవంతం చేయాలి

**పకడ్బందీగా తుది ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్**

**వివిధ శాఖల అధికారులతో టెలిఫోన్‌తో సమీక్ష**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

మహా శివరాత్రి జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలోఈ నెల 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి గరిమ అగ్రవాల్ గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులు స్వామి వారి దర్శనాన్ని సౌకర్యంగా చేసుకునేలా తుది దశ ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ, వేములవాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు, ఇతర చోట్ల మూడు షిఫ్ట్లలో సిబ్బంది ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతరకు ముందు నుంచి తరువాత మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో బస్ స్టాండ్, పార్కింగ్ స్థలాలు, ఇతర చోట్ల పూర్తి వివరాలతో హెల్ప్ డెస్క్ లు సిబ్బంది అందుబాటులో పెట్టాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని తెలిపారు. ఆలయంలోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద, బస్సు స్టాండ్ల లో తాగు నీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సెస్ అధికారులు భీమేశ్వర ఆలయం, శ్రీ బద్దీ పోచమ్మ ఆలయం, ఇతర చోట్ల 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖా ఆధ్వర్యంలో భీమన్న ఆలయం, ప్రసాదం కౌంటర్, పార్కింగ్ స్థలాలు ఇతర చోట్ల వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ లతో సిద్ధంగా ఉండాలని వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అగ్ని మాపక శాఖ అధికారులు ప్రధాన ఆలయాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు చెక్ చేయాలని, వారి సిబ్బంది గుడి ఆవరణలో జాతర సమయంలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు భక్తులకు అందించే ప్రసాదం, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించాలని ఆదేశించారు. క్యూ లైన్లు, వీఐపీలు, కళ్యాణ కట్ట, ఇతర చోట్ల రద్దీ నియంత్రణ, దర్శనం పూర్తి చేసేందుకు జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు ఆయా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. కోడెల నిర్వహణ, సంరక్షణ జిల్లా పశు సంవర్ధక శాఖ, ఆలయ అధికారులు సమన్వయంతో చూసుకోవాలని ఆదేశించారు. జాతర ఆవరణలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా చూడాలని సూచించారువృద్ధులు, దివ్యాంగులకు సహాయం కోసం వీల్ చైర్లు వాలంటీరను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి కావాల్సిన గదులు, ఆహారం, ఇతర సదుపాయాలు వేములవాడ ఆర్ డి ఓ, ఆలయ అధికారులు చూసుకోవాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా దర్శనం, వసతులలో ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేసారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, వీఐపీ, వీవీఐపీల దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్ డిఓ లు వెంకటేశ్వర్లు, రాధా బాయి, ఆలయ ఈఓ ఎల్ రమాదేవి, తదితరులు ఉన్నారు.

